


# కౌముది పై మీ ప్రతిస్పందన

You are doing good effort, i appreciate the e-magazine, it is nice to see that you take care right from cover page to contents.
Kudos to your team. Keep it up
Convey my congrats to you and your team.

***Sujatha Vellampalli***

Andari manassulu AkattukunE patrika Koumudi,. Inta chinna vayassulone enni vannelato vennelalu nimpukuntunnado.Enni mansulu vikasimpajestunnaado,.Deeniki ee october patrike nidarsanam.Evariki nacchindi vaaru chakkaga chaduvokoni aanandicchavacchu.
Kavita koumudi naa manassuni spandimpa chesindi. Chakkati bhavalu.meeku kantikiran gaariki maa krutajnataanjali.kala kaalam maa ayusshu kooda posukoni batukutu saahiti seva cheyyandi

***-Sanyasi***

Nenu gatamlo vipula magazine chaduvutu vundevadini. Ipudu maroka kottha magazine vachchinanduku naaku santoshamgaa vundi.

***vijay veerla,***
***London***

Respected sir
I am reddy masteru from vizag
I saw the item in your koumudi on maa manchi teacherlu by hari murthy
I wondered how he got the matter
Really it is very good
His heart felt feelings expressed in that
I am very proud of having such students
I thank you for placing my item in koumudi
With best regards

***Reddy Mastaru***

చంద్రశేఖర్ అజాద్ గారి కథ లో కొంచెం అస్పష్టత కనిపించింది. కథా వస్తువు మంచిదే కానీ కొంచెం క్లారిటీ ఉంటే బావుండేది. ఇలాంటి క్లిష్టమైన వస్తువుకు సరళమైన సూటియైన శైలి తప్పని సరి నా అభిప్రాయం.

*- తెన్నేటి పద్మప్రియ , హౌరా*

వారణాసి నాగలక్ష్మి గారి కథ చిన్నదే ఐనా బావుంది. చాలా సున్నితమైన సమస్యని అతి సూక్ష్మంగా వివరించారు. పెద్దవాళ్ళు చిన్నపిల్లలని కసురుకోవడం సహజంగానే అనిపిస్తుంది కానీ దాని వెనుక పసిమనసుల్లో పడే ముద్రని చాలా చక్కగా తెలియచేశారు. ఇలాంటి కొత్త కోణాలవల్లనేనేమో..'రవి గాంచని చోట కవి కాంచునే..' అంటారు. రచయిత్రి కి కంగ్రాచ్యులేషన్స్..!

*- మల్లాది లక్ష్మీప్రసాదు , ఖర్గపూర్*

ఈనెల కవితలు ఒక మోస్తరు గా వున్నాయి. బహుమతి పొందిన కవిత దేని గురించి వ్రాసారో స్పష్టంగా లేదు...సాఫ్ట్వేర్ ఉద్యోగుల గురించా, లేక కాల్‌గర్ల్స్ గురించా? ఒకటికి రెండు సార్లు చదివినా స్పష్టత కనిపించలేదు. భాషా, శైలీ బావున్నాయంతే. ఐనా సబ్జెక్టు విషయంలో పాఠకుల్ని ఇంత టీజ్ చేయడం అవసరమంటారా..?

*- అత్తిలి సూర్యప్రకాశ రావు , కువైట్*

కవితా కౌముదిలో కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి కవిత సింపిల్ గా, సూటిగా మనసుకి హత్తుకునేలా ఉంది. వీరిని తరచూ మా వూళ్ళో సాహిత్య సభల్లో కలుసుకుంటూ ఉంటాను. ఆ వయసులో కూడా ఆయన ఉత్సాహానికి కారణం..కాలంతోబాటు పెరిగిన వేగాన్ని అందుకోవడమేనేమో.. శాస్త్రి గారికి అభినందనలు..

*- పి.ఎస్.మూర్తి , విజయవాడ*

కంఠమనేని రాధాకృష్ణమూర్తి గారి కథలు ఆఫ్ బీట్ ట్రాక్ లో నడుస్తూ, వెరైటీగా ఉన్నాయి. చాలా సంవత్సరాల క్రిందట అలవాటైన వారి శైలిని మళ్ళీ మీరు పరిచయం చేస్తున్నందుకు మిమ్మల్ని అభినందించాలి..

*- కొమరవోలు సత్యవతి, కెనడా*

హేమ గారి సీరియల్ ఎప్పటిలానే ఉత్కంఠతని పెంచుతోంది.. ఎన్నాళ్ళిలా హీరోయిన్ కష్టాలు..? ఈ నెల పార్టు ఆపేసిన విధానం ఒక సస్పెన్స్ సినిమా స్క్రీన్‌ప్లే ని తలపించింది. ఏమిటీ..ఈ సీరియల్ ని డిసెంబర్ తో ముగిస్తారా? లేక కొనసాగిస్తారా? మేమైతే సస్పెన్స్ తట్టుకోలేక పోతున్నాం..త్వరగా ముగించేసి, హేమ గారిదే మరో సీరియల్ మొదలుపెట్టమని మనవి.

*- అంబటి లలిత, రాధిక, సుశీల - ఫీనిక్స్, అరిజోనా*

అబ్బా..ఎంత అద్భుతమైన కథ అందించారండీ..‘చలం‘ గారి సాహిత్యంనుంచీ!? ఇది ఆయన రెండో కథ అంటే నమ్మలేకుండా ఉన్నాం. ఎంత సరళంగా, సూటిగా, మనసుకి హత్తుకునేలా సాగిందో మాటల్లో చెప్పలేము. చదువుతున్నంతసేపూ రచనా కాలం 1920 అనుకుంటుంటే మరింత థ్రిల్లింగ్ గా అనిపించింది. ఎంత చక్కటి సన్నివేశాలూ.. స్త్రీ మనస్తత్వాన్ని ఎంత చక్కగా పట్టుకున్నారో. ముఖ్యంగా చివరి సన్నివేశం చదువుతుంటే..ఒక మంచి సినిమాలో చివరి దృశ్యం చూస్తున్నట్లుగా..అయ్యో అప్పుడే ఐపోయిందా అనిపించింది. మీ టేస్ట్ కి జోహార్లు..! మంచి సాహిత్యాన్ని మాకందించాలని మీరు చేస్తున్న ఈ ప్రయత్నాలు ఇలానే కలకాలం కొనసాగాలని మనసారా కోరుకుంటున్నాను.

*- అచ్యుతుని రాంభద్రయ్య - హైదరాబాదు*

గొల్లపూడి మారుతీ రావు గారి రేచకుడు టైటిలే కొత్తగా ఉంది. మీరు రాసిన ముందు మాటలుమరింత ఆసక్తిని కలిగించాయి.. ఆబ్బా..!

ఏం శైలీ, ఏం పాత్ర చిత్రణా..! చదువుతున్నంతసేపూ ఆ కేరక్టర్ లో కోట శ్రీనివాసరావే కనిపించాడు.. గుండెల్ని పిండేసే సన్నివేశాలు..కొద్ది పేజీల్లోనే చక్కటి దృశ్యకావ్యాన్ని కుదించి అందించారు..హేట్స్‌ఫ్ టు మారుతీ రావు గారూ..! చలం గారి కథ, మారుతీరావు గారి ఈ కథా రెండూ మాకు ఈ నెల విందు భోజనంలా అనిపించాయి.. ఇలా మీరు నెలనెలకీ ప్రమాణాలు పెంచుకుంటూ పోతుంటే మా అంచనాలు మరింత పెరుగుతున్నాయి..మీకే డేంజర్..గమనించండి.

*- కె.ఎల్. సుధారాణి, ఫుల్లర్‌టన్, కాలిఫోర్నియా*

ఈనెల విజేత రామ్ జయం గారి కథనం బావుంది. విజేత కావాలంటే కేవలం కష్టపడడమే కాకుండా ఎంత విజ్ఞానం, ఎన్ని రంగాల్లో నిష్ణాణత ఉండాలో ఇలాంటి వారి గురించి చదువుతుంటే తెలుస్తోంది... ఐతే వీరు ఒక విజయం తో సరిపుచ్చుకోకుండా, మళ్ళీ అంత కష్టంతోనూ, మళ్ళీమళ్ళీ ప్రోజెక్టులు చేపట్టడం గమనించదగ్గ విషయం..మీరు చక్కటి మిశ్రమ అంశాల్ని అందిస్తున్నారు 'కౌముది' లో.. అభినందనలు..

*- కోసూరు రాధ్యాపసూన , జెర్మనీ*

రేలంగి నరసింహా రావు గారి మొదటి సినిమా విశేషాలు బావున్నాయి. ఏ రంగంలోనైనా కష్టేఫలీ అన్న దే మూల సూత్రమని ఈ కథలన్నీ చెబుతున్నాయి. ఎన్నో ప్రజారంజకమైన సినిమాలనందించిన రేలంగి నరసింహా రావు గారి నేపథ్యం చాలా ఆసక్తిగా ఉంది..

*- రామ నర్సయ్య ఆర్.ఆర్. వి, చెన్నై*

'అ'సామాన్యుల్లో మీరందించిన వ్యాసం మనసుల్ని కరిగించింది. ఈ సారి హైదరాబాదు వెళ్ళినప్పుడు ఆ వ్యక్తిని తప్పక కలుసుకుంటాను.

*- కాశీనాథుని సత్యశ్రీనివాస్, విశాఖపట్నం*

ఈ నెల అస్త్రం, చిన్నారి సిరి శీర్షికల్లో వచ్చిన అంశాలకు చాలా పోలిక ఉంది. ఐనా వారి వారి శైలిలో ఇద్దరూ వివరించిన విధానం బావుంది. నిషిగంధ గారు కళ్ళవెంబడి నీరు తెప్పించారు.. ఆవేశం, ఆలోచన, ఆవేదన, కాలక్షేపం, విజ్ఞానం..అన్నింటినీ సమపాళ్ళలో అందిస్తున్న మీకు కృతజ్ఞుతలు..

*- పి.వి. చలపతి రావు - ఐడాహో*

ఈ నెల 'ఎక్కడున్నావు నేస్తం' టైటిల్ కి తగినట్లే మిత్రుడికోసం డాక్టర్ రచయితగారు వ్రాసిన తీరు బావుంది ముఖ్యంగా చివరలో మళ్ళీ కలుసుకుంటామో లేదో నంటూ ముగించడం..చాలా టచింగ్‌గా అనిపించింది. ఇలాంటి శీర్షికలతో మమ్మల్ని 'కౌముది' కి ఎడిక్ట్ చేస్తున్నారు..

*- రాయసం విష్ణు ప్రసాద్ - సన్నీవేల్ కాలిఫోర్నియా*

నా కామెంటు మీ వెబ్ సైటులో పోస్ట్ చేస్తే, ఆ వెబ్ సైటు టూల్ తిట్టింది "ఎర్రర్" అని. అందుకని మీకు ఈ వుత్తరం పంపుతున్నాను మళ్ళీ రాసి.

ఈ నెల చిన్నారి సిరి చదివాను. చాలా బాగుంది. ఒక చోట అయితే, కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. రాసిన విధానం కూడా చాలా బాగుంది. నాకు నచ్చింది. రచయిత్రికి అభినందనలు.

అయితే, నాకు ఒకటే ఫిర్యాదు - అది చిన్న పిల్లకి వాడిన భాష గురించి. దీనర్థం భాష బొత్తిగా బాగోలేదని కాదు. కథంతా చిన్న పిల్ల చెబుతోంది. చాలా మాటలు చిన్న పిల్ల అంటుంది. అందుకని అవి చెప్పే భాషా, అందులో వాడే పదాలూ కొంచెం చిన్న పిల్ల స్థాయిలో వుంటే, ఇంకా బాగుంటుంది. అయినా భాష అనేది విషయాన్ని గొప్పగా చెబుతుందే తప్ప, మార్చలేదు. రచయిత్రి తీసుకున్న విషయం చాలా బాగుంది.

*జె.యు.బి.వి.ప్రసాద్, క్యూపర్టినో*

